శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ఆకట్టుకుంటున్న పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు



**కావలి రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి మండలం రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు అకట్టుకుంటున్నాయి. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనపాల సుశీల్‌కుమార్ ప్రియ పర్యవేక్షణలో ఈ ప్రదర్శనలు జరుగుతున్నాయి. చెన్నైకి చెందిన డాక్టర్ ఎ.రత్నకుమార్, కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, రామాయపట్నం పోర్టు మేనేజర్ ఎన్.శేషకుమార్, నెల్లూరు పాలిటెక్నిక్ కళాశాల నోడల్ ప్రిన్సిపాల్ జి.సుధాకర్‌లు బుధవారం వైజ్ఞానిక ప్రదర్శనలకు సంబంధించిన స్టాల్స్‌ని ప్రారంభించి పరిశీలించారు. ఈ ప్రదర్శనలో రీజనల్ పరిధిలో 9 కళాశాలలు పాల్గొన్నాయి. గూడూరు గవర్నమెంట్ ఆఫ్ ఫిరామిక్ టెక్నాలజీ, గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నెల్లూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, నెల్లూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రాజుపాళెం శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరు గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి 150 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొని 53 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ చూపిన ప్రదర్శనకు మొదటి బహుమతి 25 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 10 వేల రూపాయలు అందజేయనున్నారు. ఈ ప్రదర్శనకు విచ్చేసిన విద్యార్థులకు కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనపాల సుశీల్‌కుమార్ ప్రియ అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## జిల్లా వ్యాప్తంగా 175 గోదాములు నిర్మాణం



**కోవూరు, నవంబరు16 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఎంపీఎస్‌పీ పథకం కింద 175 గోదాముల నిర్మాణాన్ని చేపడుతున్నామని, తద్వారా రానున్న రోజుల్లో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకుని సౌకర్యం రైతులకు కలుగుతుందని జిల్లా సహకార శాఖాధికారి తిరుపాల్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ ప్రాంగణంలో బుధవారం వారోత్సవాల సందర్భంగా మొక్కలు నాటే కార క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గోదాము నిర్మాణం పూర్తయితే అవన్నీ రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఉంటాయన్నారు. తద్వారా రైతులు తాము పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేవరకు ఈ గోదాముల్లో పెట్టుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. జగనన్న పక్షోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని సహకార సొసైటీల పరిధిలో 50 మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీ సేవలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం కోవూరు మండలంలో ఐదు గోదాముల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయితే ఆయా గ్రామ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం రవిసింగ్, కోవూరు సహకార బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్. నరసింహులురెడ్డి, మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## ఆరోగ్య కేంద్రాల తనిఖీ



**నెల్లూరు నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** నగర పరిధిలోని పలు యుపిహెచ్‌సి. పిహెచ్‌సి కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య బుధవారం పరిశీలించారు. తోటబడి రైతు బజార్‌లో ఉన్న ఆరోగ్యం కేంద్రం, వెంగమాంబ వీధిలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో నిర్మిస్తున్న సెంటర్‌ని పరిశీలించి, అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు అవుతున్నారో లేదో రిజిస్టర్‌ని పరిశీలించారు. రామ్మూర్తినగర్‌లో ఉన్న పిహెచ్‌సీ సెంటర్‌లో ఉన్న పరికరాలను, అక్కడ మందులు నిల్వ ఉంచే గదులను పరిశీలించారు. ఆ కేంద్రంలో ఓపి, రికార్డులను, రిజిస్టర్‌లను పరిశీలించి విధులు నిర్వహిస్తున్న వారికి తగిన ఆదేశాలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 22లోగా దరఖాస్తు చేసుకోవాలి

**నెల్లూరు నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** విజయవాడ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఎన్‌హెచ్‌ఎంలో ఖాళీగా ఉన్న స్పెషల్ పిడియాట్రిషియన్( టెలీమెడిసన్ హబ్)-01, జనరల్ ఫిజీషియన్-01 (నో ఆర్ఓఆర్) పోస్టులు కాంట్రాక్ట్ విధానములో ఉద్యోగ నియామకాల ఈనెల 22లోగా అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపి.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య బుధవారం ఒ ప్రటకనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు అన్ని సర్టిఫికేట్లు జతపరచి డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఈ నెల 16 నుంచి 22 తేదీలోపు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటలలోపు అందచేయాలని, సమయం దాటిన తరువాత సర్టిఫికేట్లు జతపరచని ధరఖాస్తులు పరిశీలించబడవని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్య ఒక్కటే పేదరికాన్ని రూపుమాపుతుందని డిఆర్ విశ్వోదయను స్థాపించారు



**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** విద్య ఒక్కటే పేదరికాన్ని రూపుమాపుతుందని డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి(డిఆర్) విశ్వోదయ విద్యా సంస్థను స్థాపించారని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద తెలిపారు. కావలి ఉమెన్ ఫోర్స్ ఆధ్వర్యంలో రామ్‌సెంటర్ నిర్వహించిన బాలల దినోత్సవ పోటీల విజేతలకు కావలి విశ్వోదయ బాలుర పాఠశాలలో బుధవారం బహుమతుల ప్రదానం, అభినందన సభ జరిగింది. ఈ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్య ఒక్కటే పేదరికాన్ని రూపుమాపే సాధనమని విశ్వసించి డిఆర్ కావలి కాలేజి స్థాపించారన్నారు. కావలి కాలేజిని జవహర్‌లాల్ మరణానంతరం 1965 నవంబరు 14వ తేది జవహర్ భారతిగా పునఃనామకరణం చేశారన్నారు. ఆ రోజున విశ్వోదయ వ్యవస్థాపక దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు.

బాలలంటే చాచా నెహ్రూకు ఇష్టమని ఆ రోజున బాలల దినోత్సవాన్ని విశ్వోదయ 72 ఏళ్లుగా జరుపుతున్నదన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలను ప్రోత్సహించేందుకు కావలి ఉమెన్ ఫోర్స్ అభినందన నిర్వహించిందన్నారు. అనంతరం బాల్‌బ్యాడ్మింటన్,కబాడీ, వాలీబాల్, ఈత, 800 మీటర్ల పరుగు పందెం విజేతలకే గాక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే వక్తృత్వం, ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణ, గ్రూప్ డాన్స్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి ఉమెన్ ఫోర్స్ అధ్యక్షురాలు యస్.ప్రభావతి, పాఠశాల ప్రదానోనాధ్యాయులు ద్వారకనాథ్ చౌదరి, పిఇటి శివకుమార్‌రెడ్డి, ఫస్ట్ అసిస్టెంట్ జి.కళ్యాణి, సాంస్కృతిక ఇన్‌చార్జ్ సి.హెచ్.బ్రహ్మయ్య, ఎన్‌సిసి ఆఫీసర్ యస్.కె.షరీఫ్, కోటయ్య జగన్నాధం, శ్రీనివాసరెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేటలో వరుస దొంగతనాలు

**ఇందుకూరుపేట నవంబర్ 16 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలో వరుస దొంగతనాలతో మండల వాసులు బెంబేలెత్తిపోతున్నారు. ముదివర్తిపాలెం రాజు కాలనీలో పోతురాజు పోలేరమ్మ దేవస్థానంలో హుండి చీరలు దొంగతనం జరిగాయి. సుమారు 10 వేలు రూపాయాలు, నిడుముసలి గ్రామంలో సాయిబాబా గుడి మరియు మాతమ్మగుడిలో సుమారు 15 వేల రూపాయాలు చీరి జరిగినట్లు పోలీసులు తెలిపారు. పల్లిపాడు గ్రామంలో ఎస్‌కె జమీలా ఇంట్లో 10 వేల రూపాయాలు నగదు, ఒక జత బుట్టకమ్మలు దొంగతనం జరిగాయని జమీలా వాపోయింది. వరుస దొంగతనాలతో ఇందుకూరుపేట ప్రజలు హడలిపోతున్నారు. పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు జగనన్న పచ్చతోరణం



**అనంతసాగరం, నవంబర్ 16, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న పచ్చతోరణం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నెల్లూరుజిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాలలో బుధవారం జగనన్న పచ్చతోరణం కార్యక్రమానికి విచ్చేసిన ఆయన తొలుత శ్రీసోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ఉప్పలవిజయ్‌కుమార్ సాదరంగా ఆహ్వానించి చరిత్ర కలిగిన ఆలయం గురించి ఆయన కలెక్టర్ వివరించారు. అనంతరం ఆలయ ధర్మకర్త ఉప్పల విజయ్‌కుమార్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ను ఘనంగా సన్మానించారు. అనంతరం గిరిజన గురుకుల పాఠశాలలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మొక్కలు నాటారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసంవత్సరం అన్ని నియోజకవర్గాల్లో 12లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. మొక్కలు నాటడం వలన దఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువస్తామన్నారు. అనంతరం వైకాపా నాయకులు ఎద్దల శ్రీనివాస్‌రెడ్డి, గుండుబోయిన ఈశ్వరయ్య, గుండుబోయిన కృష్ణయ్య, ఎపి ఎన్‌జిఓ ఆత్మకూరు నియోజకవర్గ కార్యదర్శి బల్లి చంద్రశేఖర్, సోమశిల గ్రామంలో బ్యాంక్ ఏర్పాటుకు శాశ్వత భవనాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు వినిపత్రం అందజేశారు. సోమశిల లో జరుగుతున్న ఆఫ్రాన్ ప్రాంతం గురించి ఎస్ఇ వెంకటరమణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ ఎ.వి.రమణరావ్, ఎంపిడిఓ మధుసూధన్‌రావ్, డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు .

# బాలికపై లైంగికదాడికి నిరసనగా 18న పాఠశాలల బంద్



**నెల్లూరు,నవంబరు16 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక డైకస్‌రోడ్డు ఓవెల్-14 పాఠశాలలో మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడికి నిరసగా ఈనెల 18న నెల్లూరు నగర, రూరల్ పరిధిలోని పాఠశాలల బంద్ ను నిర్వహించనున్నామని విద్యార్థి సంఘాల ఐక్యవేధిక నాయకులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక సర్వోదయ కళాశాలలో ఏపీ విద్యార్థి జేఏసీ, ఎసీఎస్యు నవ్యాంధ్ర జెఏసీ, సమాజ్వాది విద్యార్థి జెఏసీ, బిసీఎస్ ఎఫ్ హ్యూమన్‌రైట్స్ తదితర సంఘాల ఆధ ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు పి.ఆదిత ్యసాయి, షేక్.మస్తాన్ షరీఫ్‌లు మాట్లాడుతు ఓవెల్-14 పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న చిన్నారిపై అదే పాఠశాలకు చెందిన పిఆర్ఓ చేసిన లైంగికదాడి క్షమించరానిదన్నారు. కేవలం నిందితుడిని మాత్రమే పోలీసులు అరెస్టుచేశారని, అనేక మార్లు తన కూతురుపై జరుగుతున్న లైంగిక దాడి గురి ంచి విద్యార్ధిని తల్లిదండ్రులు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లకు ఫిర్యాధుచేసినా పటి ంచుకోలేదని వారు కూడా ఈ నేరంలో భాగస్వాములేనన్నారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ల పేర్లు ఉన్నా వారిని నేటికి ఆరెస్టు చేయలేదని పోలీసులు వారిని ఎందుకు అరెస్టు చేయలేక పోతున్నారో తెలియదన్నారు. ఓవెల్ విద్యాసంస్థల నిర్వాహకుడు వేణు ను కూడా నిందితుల్లో చేర్చాలన్నారు.

చిన్నారికి న్యాయం జరిగే వరకు దశలవారీగా పోరాటాలు చేసేందుకు తాము సిద ంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఈనెల 18న నెల్లూరు నగర, రూరల్ పరిధిలోని పాఠశాలల్లో బంద్ నిర్వహించనున్నామని అందరూ విద్యాసంస్థల నిర్వాహకులు తమకు సహకరించాలన్నారు. ఈ సమస్య పరిష్కారం అయే ్యవరకు ఆ పాఠశాల అనుమతులు రద్దుచేయ్యాలని మరో పాఠశాలలో ఇలా జరుగకుండా ఉండేలా విద్యాశాక అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యానికి సరైన మెడికల్ టెస్టులు జరుగలేదని తమకు తెలిసిందని, డాక్టర్లు కూడా ఇ విషయంపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థినికి చేసిన టెస్టు రిపోర్ట్సను డాక్టర్ లెటర్‌ప్యాడ్ మీద ఇవ్వాలని డిమా ండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు పి.లీలా మెహన్, వివిఎస్ ఆషిక్, అలీకాన్, చైతన్య, సంజయ్, సుధీర్, హరీష్‌యాదవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## కలువాయిలో వైభవంగా అయ్యప్ప పడిపూజ



**కలువాయి నవంబర్ 16 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయి గ్రామదేవత శ్రీకలువాయమ్మ దేవస్థానం నందు గురుస్వాములు అరిబోయిన మల్లికార్జునస్వామి,మూరంరెడ్డి సుందరరామిరెడ్డి స్వామి,అయ్యప్పల ఆద్వర్యంలో బుధవారం వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా గణపతి,అయ్యప్పస్వామి సుబ్రమణ్యంస్వామి ప్రతిమలను ప్రత్యేక పూలతో విశేషంగా అలంకరించి వేదికపై ఏర్పాటుచేశారు.అనంతరం అయ్యప్ప స్వామి కి పంచామృతాభిషేకం,విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శబరిమల్లెలో వెలసియున్న హరిహరసుతులు అయ్యప్పస్వామి ఆలయ ద్వారాలు 16 వతేదిన తీసిన సందర్భంగా కలువాయి గ్రామంలో అయ్యప్పల సహకారంతో పెద్దఎత్తున పడిపూజా కార్యక్రమాన్ని ప్రతి ఏటా లాగానే నిర్వహించడం ఆనవాయితీ అని గురుస్వాములు తెలిపారు.కలువాయమ్మ దేవస్ధానం వేదికగా ప్రతి ఏడాది మండలంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామల నుండి అయ్యప్పలు ఆలయం నందు నిర్వహించే పూజా కార్యక్రమంలో పాల్గోనడం పరిపాటి అని నిర్వాహకలు తెలిపారు.స్వామియే శరణం అయ్యప్ప అంటు స్వామి వారి శరణగోషతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది.పూజా కార్యక్రమం అనంతరం తీర్ధ ప్రసాదాలు,అన్న ప్రసాదాలను అయ్యప్పలతో పాటు భక్తులందరికి అందజేశారు.

## అయ్యప్పస్వామికి చక్రస్నానం, అభిషేకాలు



**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** శబరిమలైలో అయ్యప్పస్వామి దేవస్థానం ప్రారంభాన్ని పురస్కరించుకొని కావలి కళుగోళమ్మపేటలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో బుధవారం అయ్యప్పస్వామికి చక్రస్నానం, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం అయ్యప్పస్వాములకు 34వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ గుర్రం వెంకటేశ్వర్లు(జివి) టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. సాయంత్రం శివారెడ్డి స్వామి, మాధవస్వామి, వారి మిత్ర బృందం పడిపూజ కార్యక్రమాన్ని కనులపండుగగా నిర్వహించారు. రాత్రికి వారు అయ్యప్పస్వామి భక్తులకు, మాలదారణ చేసిన అయ్యప్పస్వాములకు బిక్షను ఏర్పాటు చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గత నెల 30వ తేది నుండి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త దుగ్గిశెట్టి నవీన్, ఆలయ కమిటీ బాధ్యులు మాజీ కౌన్సిలర్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, భవనాసి కృష్ణస్వామి, తటవర్తి చలపతిరావు, మంచాల ప్రసాద్, సన్నిబోయిన కొండలరావులు పర్యవేక్షిస్తున్నారు.

# సమస్యలపై దృష్టి సారించండి

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:** డ్రైను కాలువల్లో పూడికతీత పనులు, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తోడివేత పనులు, మురుగు పారుదల చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షాకాలపు సమస్యలను పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 49వ డివిజన్ గుప్తా పార్క్, యనమల వారి వీధి, రామిరెడ్డి వీధి, జయలలిత నగర్, పాత మున్సిపల్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల్లో వర్షాలకు దెబ్బ తిన్న రోడ్లకు అంచనాలు సిద్ధం చేసి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. డ్రైను కాలువల పూడికతీత సిల్టును ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పందుల బెడద లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈ చంద్రయ్య, శానిటరీ విభాగం సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రతికేసు అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:** గుంటూరు రేంజ్ డిఐజి సి.ఎం.తివిక్రమ్ వర్మ జిల్లాలోని నెల్లూరు టౌన్, రూరల్ పోలీసు అధికారులతో పోక్సో, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ నేరాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కేసుపై లోతైన సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేసి అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో నేరాలు తగ్గుముఖం పడుతున్నాయని సంతృప్తి వ్యక్తపరిచారు. పోక్సో కేసులలో మీ పరిధిలోపు విచారణ పూర్తి చేసి చార్జ్ షీట్ కోర్టులో ఫైల్ చేయాలని, పెండింగ్ కేసులను అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. పోక్సో కేసులలో ముద్దాయిలకు కోర్టు నందు కన్విక్షన్ పడేలా తగు జాగ్రత్తలతో సాక్ష్యాలను పొందుపరచాలని, సాక్షులకు భద్రత, భరోసా కల్పించాలని, టెక్నాలజీని ఉపయోగించుకోవాలని పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, హైవేపై ప్రమాదాలను తగ్గించాలని అలాగే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో బ్లాక్ స్పాట్‌లను గుర్తించి సంబంధిత అధికారుల సమన్వయంతో లైటింగ్, స్పీడ్‌బ్రేకర్స్ వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని అక్కడ సాధారణ స్థితికి తీసుకురావాలని కోరారు. ప్రాపర్టీ నేరాలను సమీక్షించి నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. జైలు అధికారుల సమన్వయంతో పాత నేరస్థులు, జైలు నుంచి బయట వచ్చిన ముద్దాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

మహిళా పోలీసులతో ప్రతి వారం సమావేశం నిర్వహించి నేర నియంత్రణకు దోహదపడాలని ఆదేశించారు. ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ నేరాల జాబితా ఆధారంగా నేర స్వభావాలను పరిశీలించి అనాలసిస్ చేయాలని, దానికి అనుగుణంగా నేర నివారణకు ప్రణాళికలు రచించాలని సూచించారు. క్రైం బృందాలు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, నైట్ బీట్‌లలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులపై జరిగే నేరాలను పూర్తిగా అరికట్టాలని, అందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

## పొలంబడి కెపాసిటి విల్లింగ్ ప్రోగ్రామ్



**ఇందుకూరుపేట నవంబర్ 16 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని ఎంపిడి కార్యాలయంలో అగ్రికల్చర్ ఏడి రాజ్‌కుమార్ ఏడి మారితిదేవి ఆద్వర్యంలో పొలంబడి కెపాసిటి విల్లింగ్ ట్రైనింగ్ ప్రోగాం జరిగింది. ఈప్రోగ్రాంలో ఏడి రాజ్‌కుమార్ మాట్లాడుతు పొలంబడులు ద్వారా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు పర్యవేక్షణలో రైతులు సేంద్రియ పద్దతితో తక్కువ ఖర్చుతో తక్కువ ఎరువులు ,పురుగుమందులు వాడి నాణ్యమైన కల్తిలేని ఆహార దాన్యాలు పండించిన ట్రైని రైతులు వాటిని అధిక రేట్లతో ప్రత్యేకమైన కేంద్రాల ల ద్వారా భారతదేశంలో నే కాక ఇతర దేశాలలో కూడా అమ్ముకొనుటకు ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి రైతులు ఎక్కువ రేట్లతో అము ్మకునే అవకాశం ఉందని అన్నారు. మూడు మండలాలలో పీల్డ్ లెవల్ అధికారులు శిక్షణలో ఏఇఒలు, ఇఎఎలు, విహెచ్ఎలు, పాల్గోన్నారు. శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికేట్లు అందించడం జరుగుతుందని అన్నారు.రాబోయే పదిరోజులలో పొలంబడి ద్వారా ఎంపిక చేసిన రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార ్యక్రమంలో ఏఒ శిరిషారాణి, ఏడి కార్యాలయం ఏడిఎ అనిత,ఏఒ సునీత, శాస్త్రవేత్త సురేఖ,ఎంజిఒ గ్రాప్ వెంకట్రావ్,సుహాసిని,ఎంఎఒ రఘనాదరెడ్డి, ముత్తుకూరు జ్యోత్స్న రాణి,మనుబోలు ఏఒ జహిర్, తదితరులు పాల్గోన్నారు.

## చురకశ్రీని పరామర్శించిన హ్యాపీ సేవా సంస్థ సభ్యులు



**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి కసాయి వీధిలో వుంటున్న శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సయ్యద్ హయ్యాల్ హయ్యామ్ (చురకశ్రీ) ఇటీవల గుండెకు సంబంధించిన ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న హ్యాపీ సేవా సంస్థ సభ్యులు ఆయన నివాసానికి వెళ్లి బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, గౌరవ సలహాదారులు సిరాజ్ మొగల్, అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, కోశాధికారి మారుబోయిన నాగరాజు,చేవూరి ప్రబయ్య, యం.వి.యన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెయ్యదూడల పథకం రైతులకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, నవంబరు16 ప్రభాతవార్త :** రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన పెయ్యదూడల ఉత్పత్తి పథకం పాడి రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగకరమని డీఎల్‌డీఏ చైర్మన్ జి. విజయ్‌కుమార్ అన్నారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలిదశలో జిల్లాలోని కోవూరు, తోటపల్లిగూడూరు, ఇందుకూరుపేట, అల్లూరు, బుచ్చి, వెంకటాచలం, మనుబోలు మండలాల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం ఎంపిక చేసిన గ్రామాల్లో మేలుజాతి లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించడం, తద్వారా పెయ్యదూడలను ఉత్పత్తి చేసి పాల దిగుబడిని పెంపొందించడమే అన్నారు. వాస్తవంగా ఈ లింగ నిర్ధారిత వీర్య నాలికలు మొత్తం 1350 కాగా, రైతుకు కేవలం 500 రూపాయలు చెల్లిస్తే మిగతా 850 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా చేస్తుందన్నారు. ఈ పథకంపై ఆసక్తి కలిగిన పశు పోషకులు సంబంధిత పశు వైద్య అధికారులతో ఒప్పందం కుదుర్చుకుని తమ వాటాగా ఒక్కొక్క పశువుకు 500 రూపాయలు చెల్లిస్తే చాలన్నారు.రెండు పర్యాయాలు కృత్రిమ గర్భధారణ తర్వాత కూడా పశువు గర్భం దాల్చకపోతే రైతు చెల్లించిన నగదు మొత్తం తీరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. పశువుల్లో ఎద లక్షణాలు గుర్తించి వాటికి కృత్రిమగర్భధారణ చేయించేలా ఎంపిక చేసిన గ్రామాల్లోని పశు సంవర్ధక శాఖ సహాయకులు చొరవ తీసుకోవాలన్నారు. డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన మండలాల్లో ఈ పథకం కింద 2022 ఫిబ్రవరి లోగా 3,100 పెయ్య దూడలను ఉత్పత్తి చేసేలా లక్ష్య ంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఒక్కొక్క పశు వైద్యశాలకు కనీసం 50 పశువులకు కృత్రిమ గర్భధారణ చేసేలా చొరవ తీసుకోవాలన్నారు. చేసే ప్రక్రియను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా సంబంధిత వైద్యాధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటివరకు 102 పశువులకు ఈ పథకం కింద కృత్రిమ గర్భధారణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, డీఎల్‌డీఏ డైరెక్టర్లు మల్లికార్జున్‌రావుచ వెంకటరమణయ్య ఉన్నారు.

## తల్లి స్పర్శతో బిడ్డ ఆరోగ్యవంతం




**నెల్లూరు నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** నెలలు, రోజుల తక్కువ వ్యవధిలో పుట్టిన బిడ్డలకు తల్లి దేహ స్పర్శతో త్వరగా బిడ్డలు ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని రిచ్ స్పెషాలిటీ గ్రూప్ ఆసుపత్రి అధినేత డాక్టర్ తెనాలి.రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పొగతోటలో ఉన్న రిచ్ చిన్నపిల్లల ఆసుపత్రిలో ప్రపంచ ప్రీమెచ్యూర్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడు తూ నెలలు పూర్తిగా నిండని, ముం దుగా పుట్టిన బిడ్డలను ప్రీమెచ్యూర్ బేబీలంటారని తెలిపారు. ఇలా పుట్టడం ప్రపంచవ్యాప్తంగా 30 మిలి యన్ల మంది శిశువులు ముందుగా జన్మిస్తారన్నారు. మన దేశంలో ప్రస్తుతం ఈ సంఖ్య గణనీయంగా పెరి గిందని ఆయన వెల్లడించారు. ప్రీమెచ్యూర్ బేబీలకి తల్లిపాలు ఇవ్వడం, బిడ్డను తల్లి తనతోపాటే పడుకోబెట్టు కోవడం వలన, బిడ్డకు శారీరక దేహధారుడ్యం, మానసిక ఎదుగుదల ఎంతో ఎక్కువగా వస్తుందన్నారు. తల్లిగర్భంలోలానే ఇంక్యూబేటర్ యంత్రంలో ఉంచి ముందస్తుగా పుట్టిన బిడ్డలను రక్షిస్తామని వివరించారు. సెంట్రలైజ్డ్ ఆక్సిజన్ సిస్టం, డిఫిబ్రిలేటర్స్, సిరంజ్ ఇన్ఫ్యూజన్ పంప్స్, వెంటిలేటర్స్, హైఫ్రీక్వెన్సీ ఆస్సి లేటర్స్ వంటి అత్యాధునిక పరికరాలతో ప్రీమెచ్యూర్ పిల్లలని అవసరమైన అన్ని రకాల సదుపాయాలతో ఊపిరితిత్తులు, గుండె, మెదడు, లివర్ వంటి అవయవాలను ఎదుగుదలకు పురిటి పిల్లల విభాగంలో ఉంచి మెరుగైన వైద్యాన్ని అందించి ప్రీమెచ్యూర్ శిశు మరణాలను తగ్గించడమే తమ ధ్యేయమని రవికుమార్ అన్నా రు. బిడ్డలకు తగిన రక్షణ ఇవ్వడమే కాకుండా, వారి తల్లులకు కూడా నేడు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నెలల తక్కువ బిడ్డలకు ప్రతినెలా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలియచేశారు. తమ ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలను ఉపయోగించుకుని బిడ్డల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని రవి కోరారు. ముందుగా ప్రీమెచ్యూర్ తల్లిదండ్రలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్ర మంలో జనరల్ మేనేజర్ మంచాల.ఆనంద్, డాక్టర్ వేల్పుల.భాస్కర్, సిహెచ్.హాజరత్తయ్య, పి.మధులిక పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల కేటాయింపు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు16,ప్రభాతవార్త:** నవరత్నాలు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ గృహాలు అందించే కార్యక్రమంలో భాగంగా నిర్మించిన టిడ్కోగృ హాలను లబ్దిదారులకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను కమిషనర్ డి.హరితఆదేశించారు.టిడ్కో గృహాలు, జగనన్న కాలనీల ప్రగతిపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలపై లబ్దిదారులకు ప్రోత్సా హం కలిగించే దిశగా కొన్ని కాలనీల్లో అందమైన మోడల్ గృహాలను నిర్మించి ప్రదర్శనకు ఉంచాలని సూచించారు. అర్హులైన లబ్దిదారులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి గృహ రుణాలను వేగవంతంగా మంజూరు చేయించాలని ఆదేశించారు. జగనన్న కాలనీల్లో ప్రస్తుతం బేస్‌మెంట్ పూర్తయిన గృహాలు, స్లాబ్ పూర్తి చేసుకున్న గృహాల వివరాలను అడిగి తెలుసుకున్న కమిషనర్ మౌలిక వసతులను కూడా త్వరగా ఏర్పాటు చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయడంతో పాటు పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని కమిషనర్ ఆదేశించారు. గృహాలు మంజూరైన లబ్దిదారులు కొంతమంది ప్రస్తుతానికి నగర పరిధిలో అందుబాటులో లేరని, వారిని సంప్రదించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో తాత్కాలికంగా స్థిరపడిన గృహాల లబ్దిదారులకు సమాచారం అందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. జగనన్న కాలనీలు, టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరితగతిన లబ్దిదారులకు అందుబాటులోకి తేవాలని అధికారులను కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రబాబు, నగరపాలక సంస్థ సెక్రటరీ హేమావతి, హౌసింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రజకుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం



**నెల్లూరు టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రజకుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని జేమ్స్ గార్డెన్ సమీపంలోని సీఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం నేరెళ్ల శ్రీనివాసులు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రజక వృత్తి దారుల సంఘంజిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ గడచిన మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రజకుల అబివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఏ విధంగా రజ కులను అభివృద్ధి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. విధి విధానాలు ప్రకటించకుండా చైర్మన్ డైరెక్టర్ల ద్వా రా రజకుల్లో సమావేశాలు సన్మానాలు జరుపుతూ రజకులకు మాయమాటలు చెప్పే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రజకుల అభివృద్ధికి కనీసం వేయి కోట్ల రూపాయల కేటాయించి రజకులకు ఖర్చు చేసే విధంగా విధి విధానాలు ప్రకటించి చర్యలు తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నుంచి పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేరెళ్ల శ్రీనివాసులు, రేకులు గుంట అంకయ్యలు మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకం వృత్తిదారులందరికీ ఇవ్వాలని, నెల్లూరు జిల్లాలోన పట్టణ మున్సిపాలిటీ పట్టణ కేంద్రాల్లో ఇల్లు లేని రజకులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. వృత్తి చేసేందుకు మోడరన్ దోబీ ఘాట్స్ అధునాతన యంత్రాలతో ఏర్పాటు చేసి పని కల్పించాలన్నారు. 27వ తేది నగరంలో అపోలో హాస్పిటల్ దగ్గర డాక్టర్ జెట్టి శేషారెడ్డి భవన్‌లో జరిగే జిల్లా సదస్సులో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గోనెల సిద్ధయ్య, పందేటి సురేంద్ర, బ్రహ్మదేవి వేదవతి, బొప్పరాజు వెంకటేశ్వర్లు, సురభి శ్రీనివాసులు, కంచర్ల సాయి, కోమటిగుంట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న శాలివాహన సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు




**నెల్లూరు టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 20వ తేదీన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు జరిగే వనభోజనాల కార్యక్రమం, సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని కుమ్మరి శాలివాహన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో నెల్లూరు జిల్లా కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆత్మీయ బంధం మెరుగు పడుతుందన్నారు. కార్తీక మాసం వనభోజన కార్యక్రమాలు వివిధ పుణ్య క్షేత్రాల్లో నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కుమ్మర శాలి వాహన కుటుంబీకులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఇందులో భాగంగా ఉదయం రెండు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కిసాన్ నగర్ నుంచి, మరోటి స్టోన్‌హౌస్‌పేట నుంచి బయలుదేరుతాయని వారన్నారు. ఈ బస్సులు విఆర్‌సి సెంటర్, పొదలకూరు రోడ్డు, కొత్తూరు మీదుగా బయలుదేరతాయన్నారు. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల లోపు ఆయా స్థలాల నుంచి బయలుదేరతాయన్నారు. కుమ్మర శాలి వాహన సంఘం నాయకులు శాలివాహన కుటుంబీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు కె.ఎస్.నరసయ్య, ప్రధాన కార్యదర్శి, పెళ్లూరు శ్రీనివాసులు, ట్రెజరర్ ఎం.మాల్యాద్రి, ప్రోగ్రాం ఇన్‌చార్జ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమ నేతల చరిత్ర విద్యార్థులు తెలుసుకోవాలి



**నెల్లూరు టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త:** 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రంథాలయ ఉద్యమం కొరకు పాటు పడిన ప్రముఖులు అయిన డాక్టర్ ఎస్.రంగనాథన్, పోటూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య వంటి వారు ఎంతో మంది పాటు పడిన వారి గురించి గ్రంథాలయ అధికారిణి చంద్రగిరి ఈశ్వరమ్మ విద్యార్థులకు వివరించారు. నెల్లూరు నగర మూలా పేట (బారాకాసు)లోని జస్టిస్ అన్సారీ స్మారక గ్రంథాలయంలో మూడో రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజిక కార్యకర్త షేక్ హ్యామన్ విద్యార్థులకు ప్రముఖుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రత్నం స్కూల్ టీచర్ తానా కోటయ్య, విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలు




**నెల్లూరురూరల్, నవంబరు16 ప్రభాతవార్త** బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని సూపర్‌వైజర్ అమ్మణ్ణమ్మ తెలిపారు. బుధవారం రూరల్ పరిధిలోని కొత్తూరు స్థానిక అంబాపురం ఎస్‌టి అంగన్‌వాడీ కేంద్రంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18ఏళ్ళ కన్నా తక్కువ వయసు ఉన్న ఆడపిల్లల వివాహాలను అరికట్టాలని సూచించారు. బాల్య వివాహం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా నష్టపోతారన్నారు. ప్రసవ సమయంలో శరీరం సహకరించక మరణించే అవకశాలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలని వివరించారు. చదువుకుని జ్ఞానాన్ని సంపాదించుకోవడం ద్వారా బాలికలకు అవగాహన వస్తుందన్నారు. కార ్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు, నవంబరు16 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వలంటీర్ల ద్వారా నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో శ్రీహరి సూచించారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం-2 ప్రాంతంలో బు ధవారం ఆయన సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్దేశించిన సూచనల ప్రకారం పక్కాగా చేప ట్టాలన్నారు. గ్రామ సచివాల యం కార్యదర్శి చం దన, వలంటీర్లు ఉన్నారు.

## ఈనెల 19న మహిళా అవగాహన సదస్సు

**సీతారామపురం నవంబర్ 16 ప్రభాతవార్త** స్థానిక వేదగర్భ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు ఈ నెల 19వ తేదినశుక్రవారం మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాం డెంట్ బొల్లు రాంమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న జియ్యర్‌స్వామి ఆశీస్సులతో వికాస తరంగిణి ఆద్వర్యంలో కార ్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.మహిళలకు ఆరోగ్య రక్షణ గురించి అవగాహనతోపాటు, విఐఎ పరీక్షలు చేస్తామన్నారు. మండలంలోని మహిళలందరు ఈ అవకాశాన్ని సద్దినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రబీసీజన్‌లో పొలంబడి తప్పనిసరి



**సీతారామపురం నవంబర్ 16 ప్రభాతవార్త** మండలంలోని రైతు భరోసా కేంద్రాల పరిధిలో రబీసీజన్ పొలంబడి కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని మండల వ్యవసాయాధికారి టి .చెన్నారెడ్డి సూచించారు. స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో వివిఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రతి వివిఏ మట్టి నమూనాలు సేకరించాలని సూచించారు. ఇఇఒ నారాయణ ,ఏఎస్ఒ సతీష్,ఇఎలు పాల్గోన్నారు.

## దుర్భరమైన పరిస్థితుల్లో హాస్టల్ విద్యార్థులు




**నెల్లూరు నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** జగన్ పాలనతో హాస్టల్ విద్యార్థుల బాధలు వర్ణనాతీతమని, అర్థాకలితో అలమటిస్తూ, వానకు తడుస్తూ, చలికి చలికి వణుకుతూ దుర్భర పరిస్థితులను గడుపుతు న్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల. వెంకటేశ్వర్లురెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల మాట్లాడుతూ రూ.750ఉన్న మెస్ చార్జీలను టీడీపీ 2018లో రూ.1250కి పెంచడంతోపాటు ప్రతి ఏడాది ఏప్రిల్ మాసంలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని జీవో నంబర్ 82ను విడుదల చేసిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటికి నాలుగుసార్లు పెంచాల్సిన మెస్ చార్జీలను ఒక్కసారి కూడా పెంచలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు నెలలో సంక్షేమ హాస్టల్స్‌పై సమీక్ష చేసిన సీఎం పెంచిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించినా ఇప్పటి వరకు పెంచలేదని వెల్లడించారు. పెరిగిన నిత్యావసర ధరలు వలను హాస్టల్ వార్డెర్లు విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టలేకపోతున్నారని వివరించారు. దీంతో విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నారని వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. హాస్టళ్ళు తెరిచి నాలుగు మాసాలు గడిచినా దుప్పట్లు, కార్పెట్లు, యూనిఫాంలు ఇవ్వకపోవడంతో వర్షాల కారణంగా వారు చలికి వణికిపోతున్నారన్నారు. భవనాలకు మరమ్మత్తులు కూడా చేయకపోవడంతో ఉరుస్తుండడంతో విద్యార్థులు తడిసి రోగాల బారినపడుతున్నారని మండిపడ్డాడు. తక్షణమే విద్యార్థులు పడుతున్న బాధలను గమనించి సీఎం మెస్ చార్జీలు, భవనాలను మరమ్మత్తులు చేయించాలని చేజర్ల డిమాండ్ చేశారు.

## వైఎస్ఆర్‌సిపి భీమా పంపిణీ



**అనంతసాగరం,నవంబర్16,ప్రభాతవార్త:** అపంతాగనం యండలం ఓయశిల గ్రామంలోని గుండుబోయిన ఎల్లమ్మ అనే మహిళ మంగళవారం గుండెపోతుటో మృతిచెందిన విషయం తెలిసిందే. బుధవారం అనంతసాగరం మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధన్‌రావ్ మట్టి ఖర్చులకు 10వేల రూపాయలు వైఎస్ఆర్‌భీమా ను కుటుంబ సభ్యులకు అంజదేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.పుల్లయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ మనోజ్‌కుమార్, వైసిపి నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య, గుండుబోయిన కృష్ణయ్య, గుండుబోయిన వెంకటరమణలు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో ఘనంగా ముంగమూరు జయంతి వేడుకలు



**నెల్లూరు నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభ్యుడు దివం గత నేత మూంగమూరు.శ్రీధర్‌కృష్ణారెడ్డి జయంతి వేడుకలను రెడ్‌క్రాస్, గీతామయి ఆశ్రమాల్లో ఆయన తనయుడు మూంగమూరు.చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం. సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ టీడీపీపై ఎంతో మక్కువ పెంచుకున్న నాయకుడు ముంగమూరన్నారు. ఆయన మా మధ్య లేకపోయినా మాటలు, మా మనస్సులో పదిలంగా ఉన్నాయన్నారు. ముంగమూరు ప్రజలకు సేవలను కొని యాడారు. శ్రీధర్‌కృష్ణారెడ్డి ఒక కుటుంబసభ్యుడు వలె తమతో ఉండేవాడన్నారు. కులం, మతం భేషజాలకు తావులేని మంచి మనస్సున్న మనిషన్నారు. నగరంలో టీడీపీ బలోపేతానికి పాటుపడిన వాళ్ళలో ప్రథము డన్నారు. కార్యకర్తలని నాయకులతో సమానంగా చూసిన మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి శ్రీధర్‌రెడ్డన్నారు. సామాన్య కార్యకర్త నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన వ్యక్తి కృష్ణారెడ్డని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముం గమూరు.చైతన్య, కప్పిర.శ్రీనివాసులు, అన్నంగి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కార్తీక వన సమారాధన



**నెల్లూరు టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త:** జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీన వన సమారాధన కార్యక్రమం నగరంలోని సంతపేట పొర్లుకట్ట దగ్గర నాగులపుట్ట దేవస్థానం ప్రాంగణం నందు జిల్లా అధ్యక్షులు ఖాజన వెంకటశేషయ్య ఆచారి గారి ఆధ్వర్యంలో వారి కమిటీ సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 500 మంది బంధుమిత్రులు రావడం జరిగింది. తొలుత పూజా కార్యక్రమం, అనంతరం మహిళలకు ఆటల పోటీలు, పిల్లలకు డ్యాన్స్, ఇతర ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలు, గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు మరియు విచ్చేసిన అనేక వందల మహిళలకు పుసుపు కుంకుమ వితరణ, మరియు జిల్లా మండల విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీలు విచ్చేసిన సందర్భంగా వారందరికీ పట్టణవ్యాప్తంగా విచ్చేసిన సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈరోజు జిల్లా అధ్యక్షులు ఖాజన వెంకటశేషయ్యచారి ధర్మపత్ని మంజుల గార్ల వివాహ వార్షికోత్సవం మరియు గౌరవాధ్యక్షులు జానకిరామయ్య ఆచారి గారి ధర్మపత్ని రామలక్ష్మీ గార్ల వివాహ వార్షిక మహోత్సవం కూడా జరిగింది. అనేక మంది బంధుమిత్ర శ్రేయోభిలాషులు అందరూ కూడా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పోలినేని సదా శివాచారి, బుడమగుంట జానకిరామాచారి, ప్రధాన కార్యదర్శి తల్లం సురేష్‌ఆచారి, కోశాధికారి ఏలూరు బాబు ఆచారి, ఉపాధ్యక్షులు వేములూరు రఘురామయ్యచారి, పాలూరి చంద్రచారి, ఇలపాక శివప్రసాద్, యువజన అధ్యక్షులు పేరం గావూరు మదన్మోహన్‌ఆచారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శానంపూడి మహేశ్వరి, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు యువజన కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులందరూ కూడా సతీసమేతంగా కుటుంబసభ్యులతో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## ముమ్మరంగా భూసర్వే



**ఇందుకూరుపేట నవంబర్ 16 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలో భూసర్వే ముమ్మరంగా చేస్తున్నట్లు తహసిల్దారు సుబ్బయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో 6 గ్రామాలలో భూసర్వే పూర్తి అయిందని ఆయన చెప్పారు. జంగంవారి దొరువు,పాము దొరువు కంద్రిక, కొమరిక, నిడుముసలి,పొన్నూరు,పల్లిపాళెం గ్రామాలలో సర్వే పూర్తి అయిందని అన్నారు.ప్రస్తుతం లేబూరు గ్రా మంలో సర్వే జరుగుతుందని చెప్పారు.ఈ సర్వేలో పరిపూర్ణమైన హక్కుదారుడుకు పూర్తి స్ధాయిలో న్యాయం జరుగుతుందని తహసిల్దారు తెలిపారు.ప్రజలు కూడాఈ సర్వేకి సహకరించాలని ఆయన కోరారు.90 రోజులు ఇంటి స్దలాల కోసం 236 అర్జీలు రాగా 56 అర్జీలకు పాత లేవుట్లలోనే కేటాయించడం జరిగిందని అన్నారు. 180 అప్లికేషన్లు ప్రతిపాదనలో ఉన్నట్లు తెలిపారు.

## బుచ్చి నగరాన్ని గ్రీన్ సిటీగా చేద్దాం



**బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త** జగనన్న పచ్చ తోరణంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం 14వ వా ర్డులో కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్ బుధవారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బుచ్చి రెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాను సారం,నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ నేతృత్వంలోలక్షమొక్కలే లక్ష్యంగా సాగే మహాయజ్ఞంలో భాగంగా ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతోపాటు వాటిని పరి రక్షించాలని తద్వారా బుచ్చిరెడ్డిపాళెం నగరాన్ని గ్రీన్‌సిటీగా మార్చవచ్చునని అన్నారు.ఈ సందర్భంగా ఆయ న మొక్కలు నాటారు. ఆయన వెంట వైకాపా యూత్ ఉన్నారు.

## శ్రీభాగ్ ఒప్పందం మేరకు అధికార వికేంద్రీకరణ జరగాలి



**బిట్రగుంట, నవంబరు 16 ప్రభాతవార్త** రాష్ట్రంలో శ్రీభాగ్ ఒప్పందం మేరకు అధికార వికేంద్రీకరణ కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు డిమాండ్ చేశా రు. కావలి ఎమ్మెల్యేరామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల వైసిపి నేతలు, అధికారపార్టీ ప్రజాప్రతినిధులు మూడురాజధానులకు మద్దతుగా బుధవారం బోగోలులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అంబే ద్కర్ విగ్రహం వరకు నేతలు ర్యాలీలో పాల్గొన్నారు. మండల వైసిపి కన్వీనర్ వీరరఘు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారాన్ని వికేంద్రీకరించి మూడు ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాజధానులుగా ప్రకటిస్తే ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, తదితర పార్టీలు వారి స్వార్దం కోసం బిల్లులను అడ్డుకుంటూ కోర్టులను చుట్టు తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. గతంలో శ్రీభాగ్ ఒప్పందంలో అధికార వికేంద్రీకరణ జరగాలని 85 సంవత్సరాల క్రిందటే అప్పటి నాయకులు నిర్ణయించడం జరిగిందన్నారు. అది.కార వికేంద్రీకరణ జరిగేంత వరకు తమ నాయకుడైన ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, వైసిపి నేతలు టి.పెంచలయ్య, పత్రి అంకులయ్య, టి.రమణయ్యనాయుడు, మేకల శ్రీనివాసులు, ఎ.కె.సుం దర్‌రాజ్, ఎస్.కె.షమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## తెల్లగుంటలో దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, నవంబరు 16 ప్రభాతవార్త** బోగోలు మండలం తెల్లగుంట గ్రామంలో బుధవారం కాండ్ర సతీష్ నాయుడు దాతృత్వంతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు మాట్లాడుతూ కాండ్ర సతీష్‌నాయుడు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో వుంటూ జన్మనిచ్చిన నేలను, కన్న తల్లిదండ్రులను మరవకూడదు అనే సహృదయంతో తాను సంపాదించిన దానిలో కొంత మేరకు బోగోలు మండలంలో నిరుపేదలకు వారి అవసరాలను తీర్చడం ఎంతైనా అభినందనీయమన్నారు. దళిత ఆలిండియా మిషన్ కావలి డివిజన్ కన్వీనర్ కె.సింహాద్రి రావు, గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, ప్రత్యూష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమా విద్యార్దులకు అవగాహన సదస్సు



**వెంకటాచలం నవంబర్ 16 ప్రభాతవార్త** మండల పరిదిలోని సరస్వతినగర్‌లో ఉన్న అక్షర విద్యాలయంలోని సోమా శిక్షణ కేంద్రములో విద్యార్దులకు అవగాహన సదస్సును వెంకటాచలం యూనియన్ బ్యాంక్ మేనేజర్ దీపక్ నిర్వహించారు.రిజార్వు బ్యాంకు అదేశాలు మేరకు జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రము నిర్వహించామన్నారు.విద్యార్దులు శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత సోంత కాలపై నిలబడేందుకు బ్యాంకులు అనేక రకాలు సేవలను అందిస్తుందని, సేవలు ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్దులు అభివృద్ది సాదించివచ్చునన్నారు. యూనియన్ బ్యాంకు అందిస్తున్న సేవలను విద్యార్దులకు వివరించారు.బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రములో సోమా ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి,అసిస్టెంట్ మేనేజర్ వినోద్,క్యాషియర్ గాయత్రి,గురునాద్ ,విద్యార్దులు శిబ్బంది పాల్గోన్నారు.

## కొరుటూరు సర్పంచ్‌ని పరామర్శించిన మావూలూరు



ఇందుకూరుపేట నవంబర్ 16 ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామ సర్పంచ్ పామంజి కృష్ణవేణి తండ్రి అక్కయ్యగారి వెంకటేశ్వర్లు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి మండల పార్టీ కన్వీనర్ మావూలూరు శ్రీనివాసులురెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట వైసిపి నాయకులున్నారు.

## మర్రిపాడులో గ్రామసభ



**మర్రిపాడు, నవంబర్16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడులో బుధవారం స్థానిక గ్రంథాలయం వద్ద గ్రామసభను నిర్వహించారు. ఈసభలో రెవెన్యూ సమస్యలు, పెన్షన్ సమస్యల గురించి ఎంపిడిఒ వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, మండల ఇన్‌చార్జ్ విస్తరణాధికారి సలీం, పంచాయతీ కార్యదర్శి సికిందర్, గ్రామ సర్పంచ్ ఎస్.కె.బీబీజాన్, డిప్యూటీ తహసిల్దార్ ఆనందరావ్, మర్రిపాడు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పరబ్రహ్మ స్వరూపం అయ్యప్పస్వామి



**వింజమూరు, నవంబర్16, ప్రభాతవార్త:** పరబ్రహ్మస్వరూపం అయ్యప్పస్వామి అని గాయత్రీదేవి ఆలయ గురుస్వామి ఆలా రమణయ్య పేర్కొన్నారు. బుధవారం గాయత్రీనగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పమాలధారణ చేసిన భక్తులకు అయ్యప్ప, గోవింద, శివమాల భక్తులకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నడిమూరు భక్తబృందం నిర్వహించారు .ఆలయంలోని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామి అష్టోత్రం నిర్వహించారు. అయ్యప్ప స్వామిని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. అనంతరం అయ్యప్పభక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వింజమూరు మండల పరిధిలోని వివిధ పంచాయతీల అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గురుస్వామి రామకృష , నడిమూరు యువత, సాంబశివ, మనోహర్, కృష్ణ పాల్గొన్నారు.

## హరిహరపుత్ర అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



**వింజమూరు, నవంబర్16, ప్రభాతవార్త:** వింజమూరులోని ప్రసన్నారెడ్డినగర్‌లో వేంచేసియున్న శ్రీహరి హరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలోబుధవారం ఉభయకర్తలు రేవునూరి పద్మ, అన్నపురెడ్డి వెంకటరమణమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రేవునూరి చిన్నబ్బయ్య , ఆయన కుమారులు ప్రవీణ్, నవీన్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు . కార్తీకమాసాన్ని పురస్కరించుకొని అయ్యప్పమాల ధరించిన భక్తులకు 11వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయంలోని శివలింగానికి పాలాభిషేకం, చందనాభిషేకం, కుంకుమాభిషేకం, బిల్వపత్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి కి గురుస్వామి చేబ్రోలు వసంతరావ్, ఎసిడిసి ప్రసాద్, పూర్ణా, మనం హరీష్, వెలుగోటి కృష్ణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈకార్యక్రమంలో ఉభయదాతలు అయ్యప్ప, శివమాల, గోవిందమాల, భవానీదీక్షపరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మోక్షిత, వెంకట జోషిక, శ్రీకర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సొసైటీ సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, నవంబరు16 ప్రభాతవార్త :** సహకార సొసైటీ చేస్తున్న సేవలను సంబంధిత సొసైటీ పరిధిలోని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ డీడీఎం రవిసింగ్ తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘం కార్యాలయ ప్రాంగణంలో బుధవారం 69వ సహకార వారోత్సవాల సందర్భంగా సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడుగుపాడు సొసైటీలో ప్రత్యేకంగా బ్యాంక్ ఏర్పాటు చేయడమే కాకుండా, బంగారంపై రుణాలు అందించడం కాకుండా, లాకర్ సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. రైతులు ఇటువంటి మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సహకార ఎడ్యుకేషనల్ అధికారి శ్రీనివాసులు జెండా యొక్క విశిష్టతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈసీవో తిరుపాల్ రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, కోవూరు సహకార బ్యాంక్ మేనేజర్ సుధాకర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్. నరసింహులురెడ్డి, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, లేగుంటపాడు మహిళా బ్యాంక్ సీఈవో జి. ప్రసాద్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

## పుస్తక పఠనంతో అపారమైన జ్ఞానం



**బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో 55 వ జాతీయ గ్రందాల య వారోత్సవాలు సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ పుస్తక ప్రదర్శనను బుచ్చి ఎంఇఒ దిలీప్‌కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఇఒ దిలీప్‌కుమార్ మాట్లాడుతు స్కూల్ లైబ్రరీలోని పుస్తకాలు విద్యార్దులు చదవాలని,పుస్తక పఠనం ద్వారా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అపార విజ్ఞానాన్ని సంపాదించారని ఆయన తెలిపారు.అనంతరం కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు పాఠశాల గ్రంధాలయంలో 1300పుస్తకాలు విద్యార్దులు,ఉపాద్యాయులకోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎంఇఒకి అజాదిక అమృత మహోత్సవాల సందర్భంగా మచీలిపట్నం వారి స్వా తంత్ర సమ రయోధుల జీవిత చరిత్ర, 75 మంది వీరుల ప్రచరించిన పుస్తకాన్ని బహుకరించారు.ఈకార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్దులున్నారు.

## జవహర్ భారతి కళాశాలలో రక్త గ్రూప్ పరీక్షలు




**కావలి రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు రక్త గ్రూప్ నిర్దారణ పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షల శిబిరాన్ని విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రక్త గ్రూప్ నిర్దారణ పరీక్షలు ఎంతో అవసరమన్నారు. దీని వల్ల రక్తదానం చేయడానికి గానీ లేదా స్వీకరించడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు.జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ రక్త గ్రూపు తెలుసుకోవడం వల్ల కొన్ని రకాల వ్యాధుల బారినపడకుండా కాపాడుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా 250 మంది విద్యార్థులకు రక్త గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.సుబ్రమణ్యంనాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.భాస్కర్‌రావు, షేక్ ఆయిబ్ అహ్మద్, అధ్యాపకులు, విద్యార్థులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల్లో గుంతలు ఎమ్మెల్యేకు కనిపించలేదా




**కోవూరు, నవంబరు16 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాలుగా రహదారులకు కనీసం మరమ్మతులు కూడా చేసిన దాఖలాలు లేకపోవడంతో ప్రజలు తీవ్రస్థాయిలో అవస్థలు పడుతున్నా ఈ దుస్తితి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి కనిపించలేదా అని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక తెలుగుదేశ ం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో తిరుగుతున్న ఎమ్మెల్యేకు ఈ గుంతలు ఎందుకు కనపడలేదో చెప్పాలని ప్రశ్నించారు. కనీసం ఈ రహదా రులపై నడిచి పోవాలన్నా ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో మీ దృష్టికి రాలేదా అన్నారు.పోలీ సు లు, అధికారుల సహకారంతో తూతూ మంత్రంగా ఆ కార్యక్రమాలు చేస్తున్నారే తప్ప ప్రజలకు ఏమీ ఒరిగిం దేమీ లేదన్నారు. తమ ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి రహదారులను మరమ్మతులు చేయ డం జరిగిందన్నారు. ప్రస్తుత ఈ ప్రభుత్వ పాలనలో ఒక్క రోడ్డు కూడా మరమ్మతులు చేయకపోగా దానిపై తట్టెడు మట్టి కూడా వేసిన దాఖలాలు లేవన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో ఎక్కడ చూసినా రహదారులు గుంతలమయంగా కనిస్తున్నాయన్నారు. కావలి నుంచి కోవూరు మీదుగా రియల్ ఎస్టే ట్‌కు అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నా అధికారుల్లో ఇసుమంతైనా స్పందన లేదన్నారు. ఆ అక్రమ గ్రావెల్ వాటాలో 10 శాతం ఖర్చు చేసినా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయవచ్చన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో అధికారులు ప్రజలకు సేవ చేయకుండా నాయకులకు మాత్రమే సేవలు చేస్తున్నారన్నారు. ఇప్ప టికైనా అధికారులు తీరుమార్చుకుని తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలన్నారు.రానున్నది తెలుగు దేశం ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మ ల్లారెడ్డి, అమరేంద్రరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణచైతన్య, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఎం. రవి, పార్టీ సీనియర్ నేతలు బాలరవి, శ్రీనివాసులు, ఎన్. వెంకట్, సుధాకర్‌రెడ్డి, శ్యామ్, మహేష్, బి. విజయ్‌కుమార్, గోవిం దు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సనత్‌రెడ్డి, మోహన్, కోటయ్య, తదితరులు ఉన్నారు.

## పుస్తక పఠనం ద్వారా మేదస్సు పెరుగుతుంది



**కోవూరు, నవంబరు16 ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి గ్రంథాలయాల్లో పుస్తక పఠనం చేయడం ద్వారా వారి మేదస్సు మరింత పదును పడుతుందని కోవూరు పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పేర్కొన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో బుధవారం 59వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మహనీయులు ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరామణయ్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరగంథాలయాల్లో మహనీయులకు సంబంధించిన అనేక చరిత్ర పుస్తకాలు ఉన్నాయని, విద్యార్థులు వాటిని పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శివకుమార్‌ను లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి శాలువా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, నవంబరు16 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి నాణ్యతగా పనులు సాగాలని అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం డ్వామా సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఈ పథకం కింద పనులు చేపట్టే కూలీలకు మరింత ఉపాధి కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కూలీల శాతాన్ని కూడా ఘననీయంగా పెంచాలన్నారు. అనంతరం డ్వామా సిబ్బంది వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో డ్వామా ఏపీవో సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

## నెలకొకసారి షుగర్ పరీక్షలు తప్పనిసరి



**నెల్లూరు నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** తప్పనిసరిగా నెలకొకసారి మదుమేహ వ్యాధి పరీక్షలు చేయించుకుని మందులు వాడితే షుగర్ వ్యాధిగ్రస్తులు ఆరోగ్యవంతంగా జీవించవచ్చని సుధీర్ దయాబెటిస్ సెంటర్ డాక్టర్ కె.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పొదలకూరు రోడ్డు, పద్మావతి సెంటర్‌లో ఉన్న డాక్టర్ కృష్ణారెడ్డి ప్రధమ చికిత్సాలయంలో, సుధీర్ దయాబెటిక్ సెంటర్ నెల్లూరు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆరోగ్య విభాగం నెల్లూరు, లేబూరు.సుధీర్‌రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ వ్యాధి దినం సందర్భంగా ఉచితంగా బిపి, షుగర్ రోగగ్రస్తులకు నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న షుమారు 300మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారందరికీ ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ బిపి. షుగర్ ఉన్నవారు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. మందులను కూడా క్రమం తప్పకుండా వాడాలన్నారు. మధుమేహన్ని నియంత్రించాలంటే ఖచ్చితంగా ప్రతి ఒక్కరు రోజువారీ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని వివరించారు. షుగరు ఉన్నవారు తీపి పదార్థాలను పూర్తిగా మానేయాలని సూచించారు. షుగర్‌కి ఎలాంటి హాని కలిగించని డ్రైఫ్రూట్స్, పండ్లు, కూరగాయలను తీసుకోవాలని, బియ్యం అన్నాన్ని అతి తక్కువ మోతాదులో తీసుకోవాలని వెల్లడించారు. అలా కాకండా షుగర్‌ని పెంచే పదార్థాలను తీసుకుంటే, గుండె, ఊపిరితిత్తులు, లివర్ లాంటి అవయవాలు మనకు తెలియకుండా ఇబ్బందులకు గురై, ఎన్నో రోగాలకి కారణమై ప్రాణాంతకమైయ్యే పరిస్థితులకు దారితీస్తాయని ఆయన తెలిపారు. వైద్యుడు ఇచ్చే ఆహారపు పట్టిక ప్రకారం ఆహారాన్ని తీసుకుంటే ఎలాంటి అనారోగ్యాలకి గురి కాకుండా, ఎంతో ఆరోగ్యవంతంగా జీవించవచ్చని ఆయన అన్నారు. ఈ శిబిరంలో హేమంత్‌రావ్, రమేష్‌రెడ్డి, షఫి, కలీల్‌అహ్మద్‌లు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కల్ని చంపారంటు ఫిర్యాదు



**ఉదయగిరి నవంబర్ 16 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం వెంగళరావునగర్‌లో ఒ సా మాజిక వర్గానికి చెందిన మేకలను కుక్కలు కరుసున్నాయని నెల్లూరు నుండి రప్పించిన కొంతమంది చేత పదుల సంఖ్యలో కుక్కలన్ని కాల్చి చంపడం జరిగింది.ఈ సందర్భంగా ఎలాంటి పంచాయితీల అనుమతులు లేకుండాకుక్కల్ని విచక్షణా రహితంగా కాల్చిచంపడం బాధించదగ్గ విషయమని కొంతమంది జంతుప్రేమికులుఆందోళన చెందారు.సోమా కిషోర్ అనే వ్యక్తి పెంపుడు కుక్కను కాల్చి చంపినందువల్ల అతను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

## సంగంలో నాకా బందీ నిర్వహించిన సిఐ రవినాయక్



**సంగం నవంబర్ 16 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారిపై సిఐ రవినాయక్ నాకాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా ఎస్‌పి విజయరావు ఆదేశాల మేరకు నాకా బందీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనాలు తనీఖీ చేశారు. వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి క్షేమంగా ఇంటికి చేరాలని సిఐ చెప్పారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించు కుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మూడు రాజధానులకే మా మద్దతు




**ఉదయగిరి నవంబర్ 16 ప్రభాతవార్త** మూడు రాజధానులకు మద్దతుగా వైసిపి క్యాంపు కార్యాలయం నుండి పాత బస్టాండ్ వద్దకు శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నియెజకవర్గ ప్రచార కార్యదర్శి శాంత కుమారి ర్యాలీ నిర్వహించారు. బారీగా పాల్గోన్న నియోజకవర్గ 8 మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, విద్యార్దులు పాల్గోని మూడు రాజధానులకే మా మద్దతు అని నేనాదాలతో హోరెత్తించి ఉద యగిరిని దద్దరిల్లించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన ఈకార్యక్రమంలో మూడు రాజధానులకు ప్రజల మద్దతు ఏలా ఉందో ప్రతిపక్షాలకు తెలియజేసే వి ధంగా వారికి చెంపపెట్టుగా ఈకార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి ద్యేయంగా ,అభి వృద్ధి వికేంద్రీకరణ కొరకు మూడు రాజధానులను ఏర్పాటు చేస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి అందరు ఆదరణ చూపిస్తుంటే ప్రతి పక్షాలు లేని అపోహలను ప్రజలలో కలిగించి రాష్ట్రా అభివృద్ధికి అడ్డుపడడమే అంతిమ లక్ష్యంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమ్మద్దు అని అన్నా రు. ఈకార కృక్రమంలో మండలం కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, జిల్లా జడ్‌పి కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజాద్దీ న్, ఉపసర్పంచ్ ముత్తుజా హుసేన్, ఎంపిటిసి గొల్లపలి తిరుపతయ్య, మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి, 8 మండలాలల కన్వీనర్లు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో యాన్యువల్ అథ్లెటిక్ మీట్



**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలోని డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి క్రీడా ప్రాంగణంలో బుధవారం జూనియర్ కళాశాలల యాన్యువల్ అథ్లెటిక్ మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జెబి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. క్రీడలకు, విద్యకు సమాన ప్రాధాన్యత ఇచ్చే కళాశాల కావలి జవహర్ భారతి ఒక్కటేనన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులందరూ ఎంతో ఉన్నతిని సాధించారన్నారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వోదయ విద్యాసంస్థలు ఎల్లప్పుడు క్రీడలకు పెద్దపీట వేస్తూ డాక్టర్ దొడ్ల రామ చంద్రారెడ్డి(డిఆర్) ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. జవహర్ భారతి డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సుబ్రమణ్యం, శ్యామ్యూల్‌రాజులు మాట్లాడుతూ క్రీడాకారులు విద్యకు కూడా ప్రాధాన్యత ఇస్తే మంచి ఉద్యోగాలలో స్థిరపడే అవకాశం వుంటుందన్నారు. జవహర్ భారతిలో వున్న సదుపాయాలను ఉపయోగించుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురావడానికి తోడ్పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెబి డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**విజేతలు...** జవహర్ భారతి డిగ్రీ కళాశాల స్పోర్ట్స్ వ్యక్తిగత ఛాంపియన్(మెన్) పి.దినేష్(థర్డ్ బిఎస్సీ), వ్యక్తిగత ఛాంపియన్ (ఉమెన్) వి.సునీతలు కైవసం చేసుకున్నారు. జవహర్ భారతి జూనియర్ కళాశాల స్పోర్ట్స్ వ్యక్తిగత ఛాంపియన్ (మెన్) సి.హెచ్.గణేష్, వ్యక్తిగత ఛాంపియన్ (ఉమెన్) సి.హెచ్.హైమాలు దక్కించుకున్నారు.

## గ్రంధాలయ ఉద్యమ నేతలకు నివాళులు



**సంగం నవంబర్ 16 ప్రభాతవార్త** 55 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం సంగం శాకా గ్రంధాలయం నందు గ్రంధాలయ ఉద్యమ నేతలకు గ్రందాలయ వ్యవస్థకు మూల కారకులైన వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మొదట గ్రంధాలయ ఉద్యమ నేతులు గ్రంధాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్యకి, గాడిచర్ల హరిసర్వోత్తమరావుకి డాక్టర్ ఎస్సార్ రంగనాద్‌న్‌కి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి, మహాత్మజ్యోతిరావు పూలేకి, పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు సంగం సిఐ రవినాయక్, వైసిపి నాయకులు కాకు మదుసూదన్‌యాదవ్, విశ్రాంతి ఉపాధ్యాయులు రత్నం విద్యార్దిని విద్యార్దులచే పుష్పాలంకరణ చేయించారు. ఈ సందర్బంగా సిఐ రవినాయక్ మాట్లాడుతు పుస్తక పఠనం చాలా మంచి అలవాటు అని అన్నారు. చిన్నతనం నుండే పుస్తకాలు చదవడం నేర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో లైబ్రరియన్ రవీంద్రరెడ్డి, విద్యార్దులున్నారు.

## గ్రంధాలయోద్యమ పితామహులకు నివాళులు

**కావలి రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త** 55వ గ్రంధాలయ వారోత్సవాలు పురస్కరించుకొని కావలి వెంగళరావునగర్‌లోని శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో బుధవారం గ్రంధాలయోద్యమ పితామహులకు ఘనంగా నివాళులర్పించారు. గ్రంధాలయోద్యమ పితామహులు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు ముఖ్యఅతి ధిగా విచ్చేసిన కావలి ఎంపిడివో కార్యాలయ ఇవోపిఆర్‌డి ఎస్.మహేశ్వరి, గ్రంధాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన ఆలయాలు




అని ప్రతి ఒక్కరు గ్రంధాలయాలను సందర్శించి విజ్ఞానవంతులు కావాలని కోరారు. కందుకూరు విరేశలింగం పంతులు చెప్పినట్లు చిరిగిన చొక్కా అయినా వేసుకో ఒక మంచి పుస్తకాన్ని మాత్రం కొనుక్కోవాలని తెలిపారు. గ్రంధాలయ అధికారిణి ఎస్.సునీత మాట్లాడుతూ గ్రంధాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేయడం వల్ల ప్రపంచ చరిత్ర అంతా మన కళ్ళ ముందు వుంటుందన్నారు. గ్రంధాలయ సిబ్బంది పి.సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కావలి సెబ్ స్టేషన్‌లో వాహనాలకు బహిరంగ వేలం

**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుకున్న వాహనాలకు గురువారం కావలి శాంతినగర్‌లోని సెబ్ స్టేషన్‌లో బహిరంగ వేలం వేయడం జరుగుతుందని కావలి సెబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. 23 బైక్‌లు, మూడు ఆటోలకు బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి వికేంద్రీకరణతోనే సాధ్యం



**ఆత్మకూరు, నవంబర్16, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ అభివృద్ధి వికేంద్రీకరణతోనే సాధ్యమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరులో 1937లో రాయలసీమ ప్రాంత అభివృద్ధికోసం కోస్తా, రాయలసీమ, నాయకులు చేసుకున్న శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వికేంద్రీకరణకు మద్ధతుగా భారీ సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఆర్టీసి డిపో నుండి అట్టహాసంగా ప్రారంభమైన ర్యాలీ మెయిన్‌రోడ్డు మీదుగా మున్సిపల్ బస్టాండ్‌వరకు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు మూడురాజధానులకు మద్ధతుగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో వికేంద్రీకరణ ద్వారా సామాజిక న్యాయం కోసం మూడు ప్రాంతాల అభివృద్ధికోసం ప్రయత్నిస్తున్నారన్నారు. ఆర్థిక, న్యాయ, పరిపాలన రాజధానులుగా ఏర్పాటు చేయడం వలన పాలన సౌలభ్యంగా ఉంటుందని, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈమూడు ప్రాంతాలను కేవలం 50వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఇది ప్రజలంతా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భావితరాల భవిష్యత్తుకు మూడు రాజధానులు ఎంతో అవసరమనానరు. కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటుచేయడం వలన మెరుగైన ప్రజాసేవ, మౌళిక సదుపాయాలను మెరుగు పరచడం దా ్వరా ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాది అవకాశాలు పెరుగుతాయన్నారు. ముఖ్య మంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలకు అందరూ అండగా నిలిచి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని విక్రమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రావూస్ ఎన్‌సిసి కాడెట్స్‌కు అభినందన




**నెల్లూరు, నవంబరు16 ప్రభాతవార్త–విద్య** 24వ ఆంధ్రాబెటాలియన్ కావలిలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన సిఏటిఎస్–8 క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన రావూస్ ఎన్ఎసిసి కాడెట్స్‌కు బుధవారం నగరంలోని స్థానిక రావూస డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో ఎన్‌సిసి అధికారి లెఫ్ట్‌నెంట్ ప్రసాద్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కావలిలో నిర్వహించిన సిఏటిఎస్–8 క్యాంపులో గుంటూరు గ్రూపు నుండి 480మంది పాల్గొనగా అందులో 20మంది రావూస్ విద్యార్థులు పాల్గొనటం జరిగిందన్నారు. తమ 10 మంది విద్యార్థులు క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకుగానూ 18బంగారు, 3సిల్వర్, సాధించటం జరిగిందన్నారు. ఇది తమకెంతో గర్వకారణమన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ వై.శివ సంకేత్ మాట్లాడుతు తమ విద్యార్థులను చదువుతోపాటూ అన్నీ విభాగాలో ప్రోత్సహించటం జరుగు తుందన్నారు. క్రీడలు, ఎన్‌సిసి, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార కృక్రమాలు, యూనివర్శిటీ ఫలితాలు అన్నింటిలో తమ విద్యార్థులు ఉత్తమంగా నిలువటం అభినందనీయమన్నారు. కాడెట్స్‌కు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ శివారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణ పేరుతో ప్రాంతాల మద్య చిచ్చుపెడుతున్నారు




**నెల్లూరు, నవంబరు16 ప్రభాతవార్త–విద్య** రాష్ట్రాన్ని అభివృద్ధిచేయలేని ముఖ్యమంత్రి పరిపాలనా వికేంద్రీకర ణ పేరుతో ప్రాంతాల మద్య, ప్రజల మద్య చిచ్చు పెడుతున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ఆరోపించారు. పరిపాలనా వికేంద్రీ కరణ పేరుతో వైకాపా నాయకులు నగరంలో నిర్వహించిన ర్యాలీలక నిరసగా జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో ప్రజలకు కావాల్సింది అభివృద్ధి వికేంద్రీకరణ అని పరిపాలనా వికేంద్రీకరణ కాదన్నారు. ఉన్న ఒక్క రాజధానినే అభివృద్ధి చేయలేని అసమర్ధ ముఖ్యమంత్రికి మూడు రాజధానులను అభివృద్ధి చేయటం ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. జుడీషియల్, ఎక్సిక్యూటివ్, లెజిస్టేటివ్ క్యాపిటల్స్ పేరుతో ప్రాంతాలను విడగోడుతునా ్నరని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు వీటి అర్థాలు కూడా తెలి యకుండానే వైసీపీ నాయుకులు పాలనా వికేంద్రీ కరణకు మద్దతుగా ర్యాలీలు చేపటడ్డం హాస్యాస్పదమ న్నా రు. ముఖ్యంమత్రి అసమర్ధ పాలన వల్లనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రా మిగిలిపోయిందని ఎద్దేవా చేశా రు. మన జిల్లా పరిస్థితికి వస్తే ఆర్థికంగా, వరులు పుష్పలంగా ఉన్న ప్రాంతాలను కోల్పోతే జిల్లాలోని నాయ కులు పాలాబిషేకాలు చేయటం సరైన పద్దది కాదన్నారు. వైకాపా నాయకుల తీరు చూసి ప్రజలు నవ్వు కుంటున్నారన్నారు. అనంతరం నగర అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి ము ఖ్యమంత్రి అయిన నాటినుండి రాష్ట్రంలో అభివృద్ధి అనే మాటే కనుమరుగైందన్నారు. అవసరంలేని సంక్షేమాన్ని చేస్తూ రాష్ట్రాన్ని దివాలా తీయించారని, ముఖ్యమంత్రి మాటలకు ఎదురు నిలువకుండా ప్రాంతీ య వాధాన్ని విఘాతం కల్గించి వైకాపా నాయకులను ప్రజలు ఎన్నటికీ మన్నించరన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకలు బదిపూడి సుదీర్, బొబ్బేపల్లి సురేష్, హరిరెడ్డి, రమేష్‌రాజు, అజయ్‌బాబు, సురేష్, రేవంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాజధానులతో భవిష్య తరాలకు ఉపయోగం

**నెల్లూరురూరల్, నవంబరు16 ప్రభాతవార్త** మూడు రాజధానులతో భవిష్య తరాలకు ఎంతో ఉపయోగం ఉందని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణకు మద్దతుగా బుధవారం నగరంలోని వైకాపా రూరల్ కార్యాలయం నుండి కెవిఆర్ సర్కిల్ వరకూ వైకాపా నాయకులు, కార్యకర్తలతో ప్రదర్శన చేసి మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా




ఆయన మాట్లాడుతూ, శ్రీభాగ్ ఒప్పందం స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముందుకు సాగు తున్నారన్నారు. మూడు రాజధానుల వల్ల అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నామన్న ఆయన పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. మేయర్ పోట్లూరు స్రవంతి, నగర పార్టీ అధ్యక్షులు తాటి వెంకటే శ్వరరావు, ఎఎంసి చైర్మెన్ కూకటి హరిబాబుయాదవ్, వైకాపా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరీ తదితర వివిద విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## సాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం



**చేజర్ల, నవంబర్16, ప్రభాతవార్త:** చేజర్ల మండలంలో సాగునీటి సౌకర్యం లేని గ్రామాలకు సత్వరమే నీరందించేలా కార్యాచరణ చేపట్టానని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళ, బుధవారాల్లో చిత్తలూరులో గడపగడపకు తిరిగి ప్రభుత్వం పనితీరుపై , సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలకు సంబంధించి వినతిపత్రాలు స్వీకరించారు. చేజర్ల మండలానికి ఓవైపు పెన్నానది, మరోవైపు కండలేరు జలాశయం నీరు ఉందని కొన్ని గ్రామాలకు మాత్రం సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు . గతంలో ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఎస్ఎస్ఎల్‌సి ప్యాకేజీనెంబరు–12 తెలుగుగంగ అధికారులతో సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియను పూర్తిచేయించి మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తిచేయించేలా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి టెండర్లు పిలిచేందుకోసం అధికారులతో చర్చిస్తామన్నారు. ఈఅంశంపై నీటిపారుదల శాఖామంత్రితో చర్చించి మెట్టప్రాంత రైతులకు సాగునీటిని అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. శాఖలవారీగా గ్రామాల్లో గుర్తించిన సమస్యలపై అధికారులతో సమీక్షించారు. రైతుభరోసా , జగనన్న విద్యాకానుక, జగనన్న వసతిదీవెన, విద్యాదీవెనతోపాటు గ్రామంలోని సమస్యలపై లబ్ధిదారులతోను, అధికారులతోను సమీక్షించారు. సమస్యలన్నింటిని నమోదు చేసుకొని త్వరితగతిన పరిష్కరించి అందుకు సంబంధించిన సమాచారాన్ని తనకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. భూ ఆక్రమణలు , చుక్కల భూములు, పట్టాదారు పాస్ పుస్తకాలులాంటి రెవెన్యూపరమైన సమస్యలపై సమీక్షించారు. గృహనిర్మాణ అధికారులతోను చర్చించారు. నూతనంగా ఇళ్ళు నిర్మించుకొని లబ్ధిదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి అందరికి ఇళ్ళు మంజూరు చేయాలని పేర్కొన్నారు. నుడాలో భాగంగా లబ్ధిదారులకు అవసరమైన ఇళ్ళను మంజూరు చేస్తామన్నారు. సొంత స్థలాల్లో ఇళ్ళు కట్టుకునేవారు, ఇళ్ళు తాము కట్టుకోలేకున్నా ఇతరులచేత అయినా నిర్మాణాలు జరిగేలా చూస్తామన్నారు. ఒక్కో లబ్ధిదారునికి 1.8లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి నిధులు అందుతాయన్నారు. విద్యుత్ సమస్యలపైన పలువురు వినతిపత్రాలు అందజేశారు. విద్యుత్‌శాఖ అధికారులు సక్రమంగా స్పందించలేదని విద్యుత్ సమస్యలు చాలా ఉన్నాయని వెంటనే వాటికి పరిష్కార మార్గం చూపాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే ఆయన విద్యుత్‌శాఖ ఎఇని పిలిచి సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని సూచించారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులపై సర్పంచ్ , అధికారులు, గ్రామస్తులతో సమీక్షించారు. గడపగడపకు అందిన అర్జీలన్నింటికి వెంటనే పరిష్కారం చూపాలని , ప్రజలకు అందు బాటులో ఉంటూ సేవలందించాలని అధికారులకు సూచించారు. విద్య, వైద్యం, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతోను సమీక్షించారు. ఈకార్యక్రమంలో చిత్తలూరు సర్పంచ్, మాజీ సర్పంచ్‌మోదేపల్లి పెంచలనాయుడు, జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, వైఎస్ఆర్‌సిపి ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నా యకులు గోనుగుంట రాంబాబు, మదమంచి వెంకటరత్నం చౌదరి, తేళ్ళ శేఖర్‌రెడ్డి, ముప్పే పోలిరెడ్డి, పోలం రెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి, అన్నలూరు శ్రీనివాసులునాయుడు, కర్నంవెంకటేశ్వర్లురెడ్డి, చేజర్ల ఎంపిడిఓ విజయలలిత, డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్, మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్, వ్యవ సాయాధికారి వి.శశిధర్, చిత్తలూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ నవీన్, డాక్టర్ జ్యోతి, ఐకెపి ఎపిఎం సుజన, పిఆర్ ఎఇ జయరామిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణ, విద్యుత్ శాఖ ఎఇ శ్రీకాంత్, పంచాయతీకార్యదర్శులు, విఆర్ ఒలు, సచివాలయసిబ్బంది, మండలంలోని పలుగ్రామాల వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:** లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) గడవును వచ్చే సంవత్సరం జనవరి 31వ తేదీ వరకు పొడిగించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లేఅవుట్ యజమానులకు నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో సచివాలయ వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 10 ద్వారా 2020 జనవరి 8ని అనుసరించి క్రమబద్ధీకరణకు అర్జీలు దాఖలు చేసిన లేఅవుట్ యజమానులు, లేఅవుట్‌కు సంబంధించిన పూర్తి ధ్రువీకరణ పత్రాలను కార్యాలయంలో సమర్పించి అనుమతులు పొందాలని సూచించారు. సచివాలయ వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు తమ పరిధిలోని లేఅవుట్‌లను గుర్తించి ఎల్ఆర్ఎస్‌పై యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యదర్శుల లాగిన్‌లలో ఉన్న పెండింగ్ అప్లికేషన్‌లను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రందాలయంలో ప్రముఖుల స్మరణ



**విడవలూరు నవంబర్ 16 ప్రభాతవార్త** మండలకేంద్రమైన విడవలూరు గ్రంధాలయంలో బుధవారం గ్రంధాలయం ఉద్యమంలో పాల్గోన్న ప్రముఖులను స్మరించుట కార్యక్రమాన్ని లైబ్రరియన్ ఏ నిరూప ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పాఠశాలల నుండి విద్యార్థిని, విద్యార్దులు ,వారి తల్లిదండ్రులు, ఆసక్తిగా తిలకించారు. ఈకార్యక్రమంలో ఎన్‌జిఒ శాఖర్, అక్షర ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివా సులు, జడ్‌పి హైస్కూల్ లైబ్రరియన్ వాణి తదితరులు పాల్గోన్నారు.



రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం, మండలాలకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031